'ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన'లో గుజరాత్ రైతులు

ప్రజాశక్తి - క్యాంపస్

అంతర రాష్ట్ర విజ్ఞాన యాత్రలో భాగంగా గుజరాత్ రాష్ట్రం వల్సాడ్ జిల్లాకు చెందిన రైతుల బందం గురువారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం తిరుపతిని సందర్శించారు. ఆత్మ ప్రాజెక్టులో భాగంగా ప్రకతి సేద్య పద్ధతులను ఆచరిస్తున్న రైతులకు పరిశోధన స్థానంలో చేపడుతున్న ప్రకతి సేద్య క్షేత్ర ప్రదర్శనలను డాక్టర్ పి. మహేశ్వర్ రెడ్డి వారికి వివరించారు. అలాగే డ్రోన్ సహాయంతో పంటలపై పిచికారి చేసే విధానాన్ని వారికి ప్రయోగత్మకంగా చేసి చూపించారు. పరిశోధనా స్థానంలో ఉత్పత్తి చేస్తున్న వివిధ రకాల జీవన ఎరువులు, వాటి ఉపయోగాలను డాక్టర్ రవీంద్రారెడ్డి రైతులకు వివరించారు. పరిశోధనా స్థానం నుంచి విడుదలైన పలు వేరుశనగ, మినుము, కంది రకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహ పరిశోధన సంచాలకుల డాక్టర్ సి.రమణ, వల్సాడ్ జిల్లా రైతులు, వల్సాడ్ జిల్లా ఆత్మ అధికారులు, పరిశోధన స్థాన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

ఐటి హబ్‌గా 'శెట్టిపల్లి' : అభినయ్‌రెడ్డి

- దీర్ఘకాలిక భూ సమస్యకు పరిష్కారం
- లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందించిన భూమన్

సభలో కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డి, కలెక్టర్, సిపిఎం నేత కందారపు మురళి, ఆర్డీవో తదితరులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శెట్టిపల్లి భూ సమస్య 75 ఏళ్ళ నాటిది. స్వాత్రంత్యం అనంతరం రెగ్యులరైజ్ కాకుండా మిగిలి పోయిన చిన్న గ్రామం. ప్రభుత్వాలు మారుతున్నా భూ సమస్యకు ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిన నేపథ్యంలో ఎలాగైనా శెట్టిపల్లి రైతులు, ప్లాట్ల కొనుగోలుదారులకు చక్కటి పరిష్కారం కోసం సిఎం జగన్‌మెహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, కలెక్టర్, జేసి, మండల రెవిన్యూ యంత్రాంగం అందరూ కలిసి కట్టుగా చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేయడంతో ఈ రోజు శెట్టిపల్లి భూ సమస్యకు పరిష్కారం లభించి లబ్ధిదారుల్లో సంతోషం వచ్చిందని తిరుపతి శాసనసభ్యులు, టీటీడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం శెట్టిపల్లి సచివాలయం వద్ద శెట్టిపల్లి రైతులకు, ప్లాట్ల కోనుగోలుదారులకు ప్రొసిడింగ్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ భూ సమస్యను పరిష్కరించడానికి ఏ ఒక్క రూపాయి వసూలు చేయలేదన్నారు. కేవలం శెట్టిపల్లి గ్రామస్థులకు, ప్లాట్ల కోనుగోలుదారులకు ఇచ్చిన మాట ప్రకారం నిస్వార్ధంగా మేలు చేశామన్నారు. నాలుగున్నరేళ్ళ కాలంలో ఎంతో సంతోషానిచ్చే అంశం శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారమన్నారు. జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, జేసి డికె బాలాజీ మాట్లాడుతూ శెట్టిపల్లి భూ సమస్య జిల్లా ఏర్పాటైన రెండు వారాల్లోనే తమ వద్దకు వచ్చిందన్నారు. దీన్ని పరిష్కరించడానికి అనేక మార్లు ఎమ్మెల్యే భూమన, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి, శెట్టిపల్లి భూ పరిరక్షణ కమిటీ వారు, మరో వైపు సిఎం నుండి ఆదేశాలు ఇలా వచ్చిన ఒత్తిళ్ళను సంతోషంగా స్వీకరించామని, సమిష్టి కృషితో నేడు శెట్టిపల్లి భూ సమస్యకు పరిష్కారం చూపామన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి మాట్లాడుతూ శెట్టిపల్లి భూ సమస్య చాలా జఠిలమైనదని, రైతులకు, ప్లాట్ల దారులకు న్యాయం చేస్తూ ప్రొసిడింగ్స్ ఇవ్వగలిగామన్నారు. ఈ విషయంలో అత్యంత క్లిష్టమైన ప్లాట్లదారులను అందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చి సమస్య సులువుగా పరిష్కారం అవ్వడంలో సిపిఎం నేత కందారపు మురళి ఎంతో కృషి చేశారన్నారు. 348 సాగు భూముల్లో 248 మందికి, 2448 ప్లాట్ల దారుల్లో 1396 మందికి ప్రొసిడింగ్స్ ఇచ్చామన్నారు. ఇందులో 85 శాతం భూ సమస్య పరిష్కారం అయ్యిందని, మరో రెండు వారాల్లో మిగిలిన 15 శాతం భూ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఇంకా 12 లే అవుట్లు సిద్ధం చేయవలసి ఉందని, అదీ త్వరలో పరిష్కరిస్తామన్నారు. శెట్టిపల్లిని ఐటి హబ్‌గా తీర్చిదిద్దుతూ తెలుగుగంగ నీటిని అందిస్తామన్నారు. మంగళం ఆర్‌టీఓ ఆఫీసు నుండి శెట్టిపల్లి గేటు వరకు మూడు నెలల్లో 80 అడుగుల రోడ్డును వేస్తున్నామన్నారు. సిఐటీయు రాష్ట్ర నాయకులు కందారపు మురళి మాట్లాడుతూ చిన వయస్కుడు అయినా శెట్టిపల్లి భూ సమస్య గురించి అభినయ రెడ్డి బాగా అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించడంలో మంచి చొరవ చూపారని అన్నారు. అనేక సంవత్సరాలుగా శెట్టిపల్లి భూ సమస్య పరిష్కారం కోసం ధర్నాలు, వినతులు పోరాటాలు చేశామన్నారు. మంచి కార్యాచరణతో భూ సమస్యకు పరిష్కారం లభించిందని, అధికారులు, ఎమ్మెల్యే భూమన, అభినయరెడ్డి అందరి సమిష్టి కృషితో శెట్టిపల్లి రైతులకు, ప్లాట్లదారులకు న్యాయం జరిగిందన్నారు. ఒక్క శాతం టీటీడి నిధులు తిరుపతి అభివృద్ధికి వినియోగించాలనే విషయంలో ముందుండి పోరాడామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ ఆర్.శిరీష, కమీషనర్ హరిత, ఆర్డిఓ నిషాంత్ రెడ్డి, తాహశీల్ధార్ వెంకటరమణ, డిప్యూటీ తాహశీల్ధార్ అశోక్ రెడ్డి, విఆర్‌ఓలు భూపతి, సుమన్, స్థానిక వైసిపి నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఆర్డీవో ఆధ్వర్యంలో గ్రామసభ

దళితుల ఆలయ ప్రవేశం

దగ్గరుండి దళితునికి కటింగ్‌చేయిస్తూ...

దగ్గరుండి 'కటింగ్' చేయించారు..!

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

- 'గ్రామసభ'తో సమస్య పరిష్కారం
- ఆలయంలోకి దళితుల ప్రవేశం
- శభాష్ అనిపించుకున్న అధికారులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'పోరాడితే పోయేదేమీ లేదు... బానిస సంకెళ్లు తప్ప'.. అక్షరాలా నిజమయ్యింది చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల గ్రామ దళితుల విషయంలో.. అందరిలా తాను మనిషినేనని, తనకు ఎందుకు కటింగ్, షేవింగ్ చేయరని ఓ యువ దళితుడు ప్రశ్నించాడు.. 'దళితులకు క్షౌరం చేస్తే మీ షాపులకు మేం రాబోం' అని పెత్తందారులు హుకుం జారీ చేశారని, ఈ కారణంగానే తప్ప తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ఊరి పెద్దల మాటకు కట్టుబడి క్షౌరం చేయడానికి నిరాకరించాడు క్షౌరవృత్తిదారుడు.. దీంతో ఆగ్రహించిన దళితుడు ఊళ్లోకి వెళ్లి దళితులను చైతన్యపరచి ఎస్‌ఐకి, తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఉన్నతాధికారులు గ్రామసభ నిర్వహించి ఇరు వర్గాలకు సర్దిచెప్పి, పెత్తందారులను హెచ్చరించి, ఆర్‌డిఒ సాక్షిగా దళితునికి క్షౌరం చేసేలా చేయించి 'శభాష్' అనిపించుకున్నారు. పోరాట స్ఫూర్తి నింపిన దళితుల చైతన్యాన్ని బుధవారమే 'ప్రజాశక్తి' పత్రిక వెలుగులోకి తెచ్చింది. గురువారం ఉన్నతాధికారుల స్పందనతో వివక్షకు చెక్ పడింది. వివరాలిలా ఉన్నాయి.

బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల పంచాయతీ పరిధిలో కాపలనత్తం, ఓటేరుపాళ్యం, నల్లగుంట్లపల్లి, సంతపేట తదితర ఏడు గ్రామాల్లో వెయ్యి కుటుంబాలకు పైగా ఎస్సీ, ఎస్టీలు జీవనం సాగిస్తున్నారు. వీరికి రైతుల పొలాల్లో పనిచేయడం, భవన నిర్మాణ కూలీలుగా పనులు చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఎకరా, అర ఎకరా డికెటి పొలం ఉన్నప్పటికీ అడవి జంతువులు పంటను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో ఆ భూములను బీడుగా మార్చేశారు. దీంతో కూలీలుగా మారిపోయారు. రోజంతా కష్టపడి పనిచేస్తే రోజుకు 150 రూపాయలు కూలి ఇచ్చి, భోజనం గిట్టుబాటు అవుతుంది. ఈ ప్రాంతంలో ఉపాధి హామీ పనులు లేకపోవడంతో రైతుల పొలాల్లోనే వీరికి పని. అయితే వెయ్యి కుటుంబాల్లో యువత కొంతమంది చదువుకున్నవారు ఉన్నారు. బైరెడ్డిపల్లి, నెల్లిపట్లలో క్షౌరం చేయించుకునే షాపులు ఉన్నాయి. దళితులు ఆ షాపుకు వస్తే తాము వచ్చి క్షౌరం చేయించుకోబోమని క్షౌరవృత్తిదారులను హెచ్చరించారు. బుధవారం నెల్లిపట్లకు చెందిన దళితుడు సౌందర్యరాజన్ కటింగ్ చేయాలని శివకుమార్ బార్బర్ షాపుకు వచ్చాడు. అయితే క్షౌరవృత్తిదారులను హెచ్చరించడంతో భయపడిన శివకుమార్ క్షౌరం చేయడానికి నిరాకరించాడు. పెత్తందారులు రాకపోతే తమ జీవనానికి ఇబ్బందని ప్రాధేయపడ్డాడు. ఇదేంటి అన్యాయం అని సౌందర్యరాజన్ ప్రశ్నించారు. ఊళ్లో దళితుల సాయంతో బైరెడ్డిపల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ మోహన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ కె.కుమారస్వామికి వినతిపత్రం సమర్పించారు.

స్పందించిన ఆర్డీవో మనోజ్‌కుమార్‌రెడ్డి

పలమనేరు ఆర్డీవో మనోజ్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ కుమారస్వామి, ఎస్‌ఐ మోహన్‌కుమార్ గురువారం నెల్లిపట్ల గ్రామానికి చేరుకుని గ్రామసభ నిర్వహించారు. ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని ఖండించారు. కటింగ్ షాపు వద్దకు నేరుగా వెళ్లి ఎస్సీలకు కటింగ్ చేయాలని దగ్గరుండి చేయించారు. అదేవిధంగా గుడిలోకి ఎస్సీలను రానివ్వడం లేదని వారికి తెలియపరచడంతో ఆ సమస్యనూ శాశ్వతంగా పరిష్కరించారు. ఇకపై దళితులపట్ల వివక్ష చూపితే సహించేది లేదని పెత్తందారులను హెచ్చరించారు.

పేదల సాగు భూములకు పట్టాలివ్వాలి

సిపిఎం ధర్నా

నిరసనలో వి.నాగరాజు

ప్రజాశక్తి - ఓజిలి

పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో రైతులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వందవాసి నాగరాజు మాట్లాడుతూ మండల పరిధిలోని మాచవరం గ్రామ సర్వేనెంబర్ 207, 226 భూముల్లో నిరుపేద రైతులు నిమ్మ సాగు చేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం పోలీసులను వెంటపెట్టుకుని నిమ్మ చెట్లను తొలగించడం అన్యాయమన్నారు. రెండేసి ఎకరాల భూములు కల్పించాలని పేద ప్రజలు పలుమార్లు విన్నవించినా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. మరోవైపు భూస్వాములు, పెత్తందారులు మాత్రం ఎకరాలకు ఎకరాలుగా ఆక్రమించుకుంటూ పోతుంటే రెవెన్యూ అధికారులు నిద్రపోతున్నారని ప్రశ్నించారు. కుందాం రెవెన్యూలోని సర్వే నెంబర్ 1లో 1200 ఎకరాలు మేత పోరంబోకు భూములు ఉన్నాయని వాటిని సర్వే చేసి గిరిజనులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలందరికీ భూములు కల్పించాలని పదేపదే చెబుతూ మీడియాకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. వాస్తవానికి ప్రజాక్షేత్రంలో అర్హులైన పేదలకు భూములు ఇవ్వడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సూళ్ళూరుపేట నియోజవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సాగు భూములకు పట్టాలు పంపిణీ చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. ప్రథమ పౌరుడుగా మండలంలోని మాచవరం, కుందాం గ్రామాల్లో పేదలకు భూములు కల్పించి భూ పట్టాలు ఇప్పించి పేదలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

తహశీల్దార్‌కు వినతి

పేదలకు సాగుభూములు పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఓజిలి మండలంలో పెద్ద ఎత్తున భూ పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. సీపీఎం నేతలు చాపల వెంకటేశ్వర్లు ,శివకవి ముకుందా, చెంగయ్య మాట్లాడుతూ పేదలు సాగు భూములకు పట్టాలు ఇచ్చేవరకు సిపిఎం పోరాడుతుందని తెలియజేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. తహశీల్దార్ శివరామ సుబ్బయ్య స్పందిస్తూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు పద్మమ్మ .చంద్రకళ, మాచవరం గ్రామస్తులు విశ్వనాథ్, గురవయ్య , కుందాం గిరిజనులు పాల్గొన్నారు.

అరణియార్ ప్రాజెక్టులో 'ఆయుధపూజ'

ప్రజాశక్తి - పిచ్చాటూరు

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలంలో ప్రకతి అందాలతో విరాజిల్లుతున్న అరణియార్ ప్రాజెక్టులో జైకా నిధులతో జరుగుతున్న పనులకు ప్రజలు సహకరించాలని ఎంఎల్‌ఎ ఆదిమూలం కోరారు. అరణియార్ గేట్లకు గురువారం ఆయుధపూజ నిర్వహించారు. తుడా నిధులతో రూపురేఖలు మారుతున్నట్లు తెలిపారు. వ్యూటవర్, చిల్డ్రన్స్ పార్క్, ఉద్యానవనం మొదలైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. తద్వారా అరణియార్ ప్రాజెక్టు పర్యాటక కేంద్రంగా మారనుంది ఈ కార్యక్రమంలో ఈఈ మదన్ గోపాల్ రాజు, డిఇ రత్నాకర్ రెడ్డి, తాసిల్దార్ మధుసూదన్ రావు ,ఎంపీడీవో శ్రీనివాసులు, ఏయ్ లోకేష్, ఎస్సై వెంకటేశ్వర్లు, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కే చలపతి రాజు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఉక్కుపాదం మోపారు. తిరుపతి నగరంలో గురువారం ప్లాస్టిక్ విక్రయాలపై కార్పొరేషన్ ప్రజా ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ దాడులు నిర్వహించారు. 85 కేజీల మేర సింగిల్ యూజ్ ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు, సీజ్ చేసి, సుమారు 72 వేల రూపాయలు అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన మేరకు 120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ఉత్పత్తులు విక్రయం, వినియోగించడం చట్ట విరుద్ధమన్నారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, కప్పులు, ప్లేట్లు, గ్లాసులు, స్పూన్లు, ఫోర్క్ లు, స్ట్రాలు, థర్మాకోల్ ప్లేట్స్, కంటైనర్స్, అర్ధలీటర్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళు, పాలిప్రోపలిన్ క్యారీ బ్యాగ్స్, వాటర్ ప్యాకెట్స్ వంటివి విక్రయిస్తూ పట్టుబడితే రూ.5 వేలు నుంచి రూ. 25 వేలు వరకు లభ్యతను బట్టి జరిమానా విధిస్తామన్నారు. అలాంటి దుకాణాలను సీజ్ చేస్తామని, మరొకసారి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన వారి ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. ఈ దాడుల్లో శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య , సుమతి పాల్గొన్నారు.

హోంగార్డు నిర్లక్ష్యం

ప్రజల ప్రాణాలతో చెలగాటం

విద్యుత్ తీగలు తెగి భయభ్రాంతులు

ప్రజాశక్తి - నాయుడుపేట

బాధ్యతగల వృత్తిలో ఉండి హోంగార్డు నిర్లక్ష్య ధోరణి చుట్టుపక్కల ప్రాంతాల వారిని భయభ్రాంతులకు గురిచేసింది. విద్యుత్ శాఖకు ఎటువంటి సమాచారం ఇవ్వకనే ఇంటిముందు ఉన్న మామిడిచెట్టు కొమ్మలు నరికే ప్రయత్నం చేయగా, విద్యుత్ వైర్లు తెగి కింద పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. గురువారం ఉదయం అగ్రహారంపేట అరుంధతివాడలో జరిగిన సంఘటనే ఇందుకు సాక్ష్యం.

నాయుడుపేట విద్యుత్ శాఖ కార్యాలయం పక్కనే ఉన్న అగ్రహారం పేట అరుంధతివాడలో హోంగార్డు వీరరాఘవులు తన ఇంటిముందు రోడ్డులో ఉన్న మామిడిచెట్టు కొమ్మలను ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా కొంతమంది వ్యక్తులతో కలిసి కొట్టే ప్రయత్నం చేశాడు. అయితే కొమ్మలను తొలగించే క్రమంలో ఆ చెట్టుకొమ్మలు కరెంట్ సరఫరా అవుతున్న తాగలపై పడి కరెంట్ తీగలు తెగిపోయి రోడ్డుపై పడ్డాయి. నిత్యం రద్దీగా ఉండే ఆ రోడ్డులో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒక్కసారిగా కరెంట్ తీగలు తెగిపోవడంతో ఆ గ్రామంలోని చుట్టుపక్కల ఇళ్లల్లో టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, ఏసీల నుంచి మంటలు చెలరేగి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. కాసేపు ఏం జరుగుతుందో తెలియక ప్రజలు ఇళ్లల్లోంచి పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న అనంతరం హోంగార్డు వీరరాఘవులుపై వాగ్వివాదానికి దిగారు. అయితే వీరరాఘవులు 'మా ఇల్లు మా ఇష్టం వచ్చినట్లు చేస్తాం' అంటూ అతను, అతని భార్య గ్రామస్తులతో గొడవ పడ్డారు. మీకు దిక్కున్నచోట చెప్పుకోమనడంతో ఆగ్రహించిన ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. విద్యుత్ శాఖపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని మండిపడ్డారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించగా, హోంగార్డు తమను సంప్రదించలేదని, తమ వద్ద ఎటువంటి అనుమతులు తీసుకోలేదని, ఇది చాలా ప్రమాదకరంతో కూడుకున్న చర్యని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, పోలీసులకూ ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

2018 జనవరి 21వ తేదీన శ్రీకాళహస్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభ వేదికగా



మన్నవరం పాయే... ఎస్ఎస్ కెనాల్ రాదాయే...!

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రజా సమస్యలను ప్రజా క్షేత్రంలోనే తెలుసుకునేందుకు అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2018లో ప్రజాసంకల్ప యాత్ర చేపట్టారు..' ఒక్క ఛాన్స్' పేరిట 2019లో అత్యధిక సీట్లతో అధికారాన్ని చేపట్టారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా 2018 జనవరి 21వ తేదీన శ్రీకాళహస్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభ వేదికగా రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, ప్రజలనుద్దేశించి ఎన్నో హామీలను ఇచ్చారు..అయితే అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు గడిచిపోతున్నా ఏ ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదు. రాయలసీమ జిల్లాలకు వరమైన భెల్ మోగనే లేదు..! తూర్పు మండలాలను సస్యశ్యామలం చేసే ఎస్‌ఎస్‌కెనాల్ పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి..గాలేరు-నగరి పనులు ముందుకు కదల్లేదు..సీపీఎస్ కాస్త జీపీఎస్ అయ్యింది..నిత్యావసర ధరలు కొండెక్కి కూర్చున్నాయి..ముట్టుకోకనే కరెంట్ బిల్లులు షాక్ కొడుతున్న పరిస్థితి.

- **తండ్రి కల కల్లేనా..!**

రాయలసీమ జిల్లాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతో పోటీ పడి మరీ మన్నవరం భెల్ పరిశ్రమను ఏపీకి వచ్చేలా చేశారు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. మొదట్లో కడపలో పెట్టాలని డిమాండ్లు వచ్చినా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి-వెంకటగిరి మార్గంలోని మన్నవరం అనుకూలంగా ఉండటంతో ఇక్కడికి తరలించారు. ఈ నేపథ్యంలో 2010 సెప్టెంబర్ 1వ తేదీన చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి మండలం మన్నవరం వద్ద భారీ విద్యుత్ ఉపకరణాల తయారీ పరిశ్రమ బెల్‌కు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ శంకుస్థాపన చేశారు. రెండు దశల్లో పరిశ్రమను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.6 వేల కోట్లు నిధులు కేటాయించింది. పరిశ్రమలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా 6 వేల ఉద్యోగాలు, పరోక్షంగా 10 వేల ఉద్యోగాలను కల్పించాలన్నది ముఖ్య ఉద్దేశం. అయితే ఆరంభంలో పనులు కాస్త జోరుగానే సాగినా..'రాను రాను రాజుగారి గుర్రం గాడిదైనట్లు' పనులు అటకెక్కాయి. అయితే 2018లో శ్రీకాళహస్తిలో జరిగిన బహిరంగ సభనుద్దేశించి మన్నవరం పరిశ్రమ ముందుకెళ్లకపోవడంపై అప్పటి టీడీపీ ప్రభుత్వంపై జగన్ పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. మన్నవరం పరిశ్రమ తనతండ్రి కలగా చెప్పుకున్నారు. టీడీపీ, బీజేపీలు నిధులు రానివ్వకుండా నీరుగార్చారంటూ ఆరోపించారు. తాను అధికారంలోకి వస్తే కేంద్రంతో కొట్లాడి పూర్వ వైభవం తీసుకొస్తానని హామీ ఇచ్చారు. మరి అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లు గడిచిపోతున్నా హామీ సంగతేమైనట్లో జగన్‌కే ఎరుక మరి. ఇదిలా ఉంటే మన్నవరం పరిశ్రమను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గుజరాత్‌కు తరలించేసినట్లు ప్రచారం కూడా జరుగుతోంది.

- **సా..గుతన్న ఎస్ఎస్ కెనాల్**

తిరుపతి జిల్లాలోని వెంకటగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాలకు సాగునీరు.. తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజవకర్గాల ప్రజలకు తాగునీరు అందించే సోమశిల-స్వర్ణముఖి అనుసంధాన కాల్వ పరిస్థితి దారుణంగా మారింది. రూ.350 కోట్ల రూపాయల అంచనాలతో సోమశిల-స్వర్ణముఖి కాలువ నిర్మాణాలు ప్రారంభించి, దాదాపు 220 కోట్ల మేర ఖర్చుపెట్టి కొంత మేర నిర్మాణాలు పూర్తిచేసి నీటిని విడుదల చేశారు. సుమారు 70 శాతం మేర పనులు పూర్తయ్యాయి. జిల్లాలోని రాపూరు, డక్కిలి, వెంకటగిరి, శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లోని లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా సోమశిల - స్వర్ణముఖికాలువ పనులు చేపట్టారు. ఈ కాలువ నుంచే పరిసర ప్రాంతాల జలాశయాలను నింపి 140 గ్రామాలకు తాగునీరు అందించేలా ప్రణాళికలు రూపొందించారు. సోమశిల - స్వర్ణముఖి కాలువ ఏర్పాటుకు అవసరమైన భూములు సేకరించినా, పరిహారం పంపిణీలో తీవ్ర ఆలస్యం అవుతోంది. ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లో పరిహారం అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాదయాత్ర సమయంలో కాలువ నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన జగన్ నాలుగున్నరేళ్లు గడచినా ఎలాంటి పరిష్కారం చూపలేదనీ, కనీసం నిర్వహణకు నిధులు విడదల చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కాలువ నిర్మాణాలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

జగనన్న పాదయాత్ర హామీలు హుళక్కేనా..!

అదేవిధంగా గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులు 80 శాతం పూర్తయినా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో అవికూడా ముందుకెళ్లని పరిస్థితి ఏర్పడింది.

- **షాక్ కొడుతున్న విద్యుత్ బిల్లులు**

కరెంట్ ముట్టుకోకనే షాక్ కొట్టే పరిస్థితి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో నెలకొన్నాయి. యూజర్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలంటే ప్రజలపై ఎడాపెడా విద్యుత్ భారాలు మోపుతున్న పరిస్థితి. ఏ నెలకు ఎంత కరెంట్ ఛార్జీ కట్టాలో సామాన్యులకు అర్థం కాని పరిస్థితి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 3 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిచారు. ఇదే విషయాన్ని ప్రతిపక్ష నేతగా జగన్ శ్రీకాహస్తి బహిరంగ సభలో ప్రస్తావించారు. తానొస్తే కరెంట్ ఛార్జీలు పూర్తిగా తగ్గించేస్తానంటూ హామీ ఇచ్చారు. అయితే వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కిన నాలుగున్నరేళ్లకాలంలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుడిని ఏకంగా కోలుకోనీయకుండా చేసింది. నెల బిల్లు రూ.500 వచ్చే వారికి రూ.1500, వెయ్యి వచ్చే వారికి రూ.2 వేలు ఇలా మూడింతల మేర విద్యుత్ ఛార్జీలు పెరిగిపోయిన పరిస్థితి. తాకకుండానే బిల్లులు షాక్ కొట్టే పరిస్థితి నెలకొంది. ఇక నిత్యావసర ధరల పరిస్థితి చెప్పనలివి కాదు. నాలుగేళ్ల జగన్ పాలనలో అన్ని ధరలు కొండెక్కి కూర్చున్నాయే తప్ప కొండ దిగిన దాఖలాలు లేవు.

- **సీపీఎస్ కాస్త జీపీఎస్**

ఒక్క అవకాశం పేరిట అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వానికి మొట్టమొదటగా ఓట్లేసిన వారిలో ఉద్యోగులు ముందుంటారు. ప్రతిపక్షన నేతగా జగన్ వారికిచ్చిన ఓపీఎస్ హామీనే ఇందుకు కారణం. తాను అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తానని శ్రీకాళహస్తి సభ వేదికగా జగన్ హామీ ఇచ్చారు. సీపీఎస్ రద్దు-ఓపీఎస్ అమలును ఇన్నాళ్లూ నాన్చుతూ వచ్చిన జగన్ సర్కార్ నాలుగేళ్ల తర్వాత జీపీఎస్ అంటూ కొత్త పల్లవి అందుకోవడంతో అవాక్కవ్వడం ఉద్యోగులవంతైంది.

శ్రీకాళహస్తిలో రాహుకేతు పూజలు నిర్వహిస్తున్న రష్యా దేశస్తులు

రాహు-కేతు పూజల్లో రష్యన్లు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహు-కేతు పూజల్లో గురువారం 20 మంది రష్యా దేశస్థులు పాల్గొన్నారు. మొదట ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం రష్యా దేశస్థులకు ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని శిల్ప సంపదను చూసి రష్యా దేశస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

అమ్మవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : ఈవో

ప్రజాశక్తి - తిరుచానూరు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు విస్తతంగా ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో గురువారం ఉదయం జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇతర టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని అమ్మవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నవంబర్ 14న గజ వాహనం, 18న పంచమి తీర్థానికి విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పంచమితీర్థం నాడు శ్రీవారి పడి ఊరేగింపు అలిపిరి పాదాలమండపం నుంచి మొదలవుతుందని, కోమలమ్మ సత్రం, పసుపు మండపం మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకుంటుందని తెలిపారు. దారి పొడవునా గజరాజులకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని, తిరుపతి కార్పొరేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని ఈ మార్గాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అదేవిధంగా స్విమ్స్, కేంద్రీయ వైద్యశాల నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య శిబిరం, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలని కోరారు. 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 9న లక్ష కుంకు మార్చన, అంకురార్పణకు తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వాహనసేవలను ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని ఆదేశించారు. భక్తులకు సేవలందించేందుకు తగినంత మంది శ్రీవారి సేవకులను ఆహ్వానించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంకటర మణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, అర్చక స్వాములు బాబుస్వామి, మణికంఠ స్వామి ఇతర అధికారులు పాల్గొన్నారు.

'మా భూమి మాకు కావాలి..'

ప్రజాశక్తి -కోట : 'మా భూమి మాకు కావాలి..' అని నిరుపేదలైన యల్లసిరి పుల్లయ్య, పట్టపు గురవయ్య, పట్టపు పోలయ్య, దారా మస్తానయ్య లకు వారసులైన యల్లసిరి సుబ్బయ్య, కుంచెం రాజేష్, కుంచెం రత్నమ్మ, దారా సుబ్బమ్మలు కోట తహశీల్దార్ పద్మావతిని కలిసి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొంతకాలం క్రితం తమ పెద్దవారు కట్టా గోపాలయ్య, పురిణి శైలమ్మ లకు తమ భూమిని కౌలుకు ఇచ్చాని అయితే కొంత కాలంగా కౌలు ఇవ్వకపోవడంతో వారసులమైన తాము తమ భూమిని మాకు ఇచ్చేయాలని అడగగా ఆ భూమిని తమ పేరున మార్చేసుకున్నామని, ఈ భూమికి మీకు ఎటువంటి సంబంధం లేదు' అని చెప్తున్నారన్నారు. కోట తహశీల్దారు పద్మావతికి న్యాయం చేయాలని వినతిపత్రం అందించామని తెలిపారు.

భాకరాపేట ఎస్ఐగా ఎస్‌జి హేమాద్రి

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: భాకరాపేట ఎస్ఐగా ఎస్‌జి హేమాద్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. భాకరాపేటలో పనిచేస్తున్న ప్రకాష్ కుమార్ బదిలీ కావడంతో మదనపల్లి 2 నుండి బదిలీపై హేమాద్రి ఇక్కడికి వచ్చారు.

ఎస్ఇఎస్ పరీక్షపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఇవో 2 దయాకర్

ప్రజాశక్తి -ఏర్పేడు: స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష నిర్వహణపై మేర్లపాక ప్రాథమిక పాఠశాల, మన్న సముద్రం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని 3,6వ తరగతి విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి 2 దయాకర్ స్మార్ట్ టీవీ ద్వారా సందేహాలు నివృత్తి చేసి నమూనా పరీక్ష పత్రాలను విశ్లేషిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షకు ఎంపికైన పాఠశాలలో పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేర్లపాక, మన్న సముద్రం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆస్పత్రి వద్దకే పింఛను..!

ఆస్పత్రిలో రత్నమ్మకు పింఛను అందిస్తున్న వాలంటీరు మునెమ్మ

ప్రజాశక్తి- ఏర్పేడు : ఏర్పేడు మండలం పాతవీరాపురం గ్రామానికి చెందిన చెంగారెడ్డి భార్య కొంగర రత్నమ్మ ఆరోగ్యం సరిలేక తిరుపతిలోని నారాయణాద్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. ఆ విషయం తెలుసుకున్న వాలంటీరు మధురాంతకం మునెమ్మ నారాయణాద్రి హాస్పిటల్ వద్దకు వెళ్లి కొంగర రత్నమ్మకు పింఛన్ అందించారు. తన వద్దకు పింఛను తీసుకొచ్చి ఇచ్చినందుకు రత్నమ్మ సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది.

మహిళలకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గూడూరు పట్టణానికి చెందిన ఫిజియోథెరపీ డాక్టర్ దేవరపు చంద్రశేఖర్ రెడ్డి, స్వాతి దంపతులు దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. యువత సమాజసేవలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాచ్ షాప్ రాము, కోట వెంకటేశ్వర్లు, కుమార్ నాయుడు, వెంకటేశ్వర్లు, పిల్లి శీను, ఆక్వా రమేష్, తనూజ్ కుమార్, శ్రీహరి, నాగరాజు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలను విస్మరిస్తే ఏ పార్టీకీ భవిష్యత్ లేదు: టిడిపి

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : బీసీ, ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన ఏ ప్రభుత్వమూ మనుగడ కొనసాగించలేదని గూడూరు టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. గూడూరు లోని టిడిపి కార్యాలయంలో పట్టణ టిడిపి కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ టిడిపిని దెబ్బతీయాలని ప్రభుత్వ సాయంతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు బనాయించిందని ప్రజలు నిజాన్ని తెలుసుకుని బెయిల్ పై విడుదలైన చంద్రబాబు నాయుడుకి అఖండ స్వాగతం పలికారని దీంతో వైసిపి కనుమరుగయ్యే ఛాయమని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో లిక్కర్ పాలసీకి సంబంధించి కేసులు పెట్టి మరో కేసు పెట్టేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని, న్యాయం గెలుస్తుందన్న నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు చెంచురామయ్య, ఇజ్రాయిల్ కుమార్, శ్రావణి లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రజాసమస్యలకు తక్షణం సత్వర న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జగనన్నకు చెబుదాం'ను చిన్నగొట్టిగల్లు లో శుక్రవారం ఉదయం 7.30 గంటలకు నిర్వహించనున్నారని ఎంపిడిఓ యుగంధరరెడ్డి గురువారం పేర్కొన్నారు. నేడు జరగున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారన్నారని ఉదయం 7-30గంటలకు నుంచే ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఎంపిడీఓ కోరారు.

శ్రీ చైతన్య స్కూలు విద్యార్థులకు ఆర్డీఓ అభినందన

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రతి సంవత్సరం పాల్గొనే నాసా నిర్వహించే యన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టులో కోట శ్రీ చైతన్య స్కూల్ నుంచి పాల్గొంటున్న క్యామల్ జాన్, సాయి సుదీప్, విఘ్నేశ్, చాతుర్య, అజిత్, కుశాల్, సాత్విక్ ప్రిన్స్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ కోట ప్రగతిని విశ్వస్థాయిలో తెలిపిన అభినందన లక్ష్య నిర్దేశం చేశారు. 2022 యన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా ఆర్డీఓ కిరణ్ కుమార్, తహశీల్దారు పద్మావతి హాజరయ్యారు. ఆర్డీఓ కిరణ్ కుమార్ మాట్లాడు తూ విద్యార్థులుగా మొదట మానవీయ విలువలు నేర్చుకుని విజ్ఞానవంతులుగా నేటి పోటీ ప్రపంచంలో ముందుకెళ్లాలని చక్కని ప్రేరణ కలిగించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు టి -షర్ట్స్, పెన్స్, మెడల్స్, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేంకట సుధీర్, జోనల్ డీన్ శివయ్య, నాసా ఇన్‌చార్జి రామకృష్ణ, జోనల్ పీడీ ఠాగూర్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

బిజెపి అవకాశవాద రాజకీయలను తిప్పికొట్టాలి : సిపిఎం

ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర కరపత్రాలు విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు వెంకటేష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : బిజెపి అవకాశవాద రాజకీయాలను తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేష్ పేర్కొన్నారు. ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర కరపత్రాలను స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద వెంకటేష్ గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అక్టోబర్ 28వ తేదీ నుంచి కర్నూలు జిల్లాలోని ఆదోని నుంచి బస్సుయాత్ర ప్రారంభమైందని ఈ బస్సు యాత్రకు మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎంఏ గఫూర్, విక్రుష్ణయ్య నాయకత్వం వహిస్తున్నారన్నారు. ఈ నెల నాలుగో తేదీ ఈ యాత్ర తిరుపతి జిల్లాకు విచ్చేయనున్న సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ప్రజాభేరి బస్సుయాత్రకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు అప్పగిస్తోందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా బిజెపికి మద్దతు పలికి రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక హోదా, విభజన హామీ చట్టాల అమలు డిమాండును గాలి కొదిలేశారన్నారు. బిజెపిని ఓటమి పాలు చేసి దేశాభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ యాత్ర ముగింపు సందర్భంగా విజయవాడలో ఈనెల 15 తేదీ జరిగే బహిరంగ సభకు ప్రజలు, కార్మిక కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టు ఉమాశంకర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పిచ్చాటూరు: నాలుగు రోజులుగా ఫీవర్ తో బాధపడుతూ చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న పిచ్చాటూరు మండల(సత్యవేడు నియోజకవర్గం ఇంఛార్జి)ఆంధ్రప్రభ విలేకరిని ఉమాశంకర్ ను సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, వైసిపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యం కోసం మొక్కులు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండల టిడిపి అధ్యక్షులు యం సుధాకర్ నాయుడు తిరుమల కొండకు నడిచి వెళ్లి తలనీలాలు సమర్పించు కుంటానని మొక్కుకున్నారు. ఈ మేరకు తిరుమలకు కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. చంద్రబాబు నాయుడు ఆరోగ్యం బాగా ఉండేలా, ఈ రాష్ట్రభవిష్యత్తు బాగుపడేవిధంగా కలలు కనే నాయకుడి ని ఆశీర్వదించాలని మొక్కులు తీర్చుకున్నానని ఆయన తెలిపారు.

ఉచిత టైలరింగ్ శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : నవభారత్ సేవ సమాజ్ ఆధ్వర్యంలో సిల్క్ ఇండియా జన శిక్షణ సంస్థ వారి సౌజన్యంతో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. నవభారత్ సేవా సమాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రహమతుల్లాషరీఫ్ మాట్లాడుతూ మహిళలు ఉచిత కుట్టు మిషన్ నేర్చుకోవడం వల్ల ఆర్థికంగా అభివద్ధి చెందుతారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశ అభివద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అనిల్, లోకేష్, సిబ్బంది అప్సర్ భాను, అమ్రిన్ తాజ్, సురేఖ, మంజులవాని పాల్గొన్నారు.

19న నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు రెస్టారెంట్లు ప్రారంభం

ఘనంగా రెస్టారెంట్స్ అతి పెద్ద కిచెన్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: జబర్దస్త్ ఆర్పీ బ్రాండ్ రాష్ట్రంలో ఆరంభమై అశేష ప్రజాదరణ పొందుతున్న నెల్లూరు పెద్దిరెడ్డి చేపల పులుసు రెస్టారెంట్లు ఈనెల 19న తిరుపతి నగరంలో ప్రారంభం కానున్నాయి. ఈమేరకు చింతచేను రోడ్డులోని స్టార్ లైట్ హోటల్ ఎదురుగా నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు రెస్టారెంట్లకు సంబంధించిన సంప్రదాయ కట్టెల పొయ్యితో నూతనంగా ఏర్పాటు చేసిన అతి పెద్ద కిచెన్ సెంటర్ ను గురువారం ఉదయం పూజలు చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు రెస్టారెంట్ల అధినేత జబర్దస్త్ ఆర్పీ విచ్చేసి తిరుపతి రెస్టారెంట్ల ప్రాంచేజ్ ప్రతినిధులు వంశీకృష్ణ, ఏడుకొండలు, బాలాజీ కిరణ్, చంద్రశేఖర్, సుబ్రమణ్యంలతో కలిసి కిచెన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జబర్దస్త్ ఆర్పీ మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన తాను నెల్లూరు చేపల ప్రత్యేకతను గుర్తించి అత్యంత ప్రసిద్ధి గాంచిన బ్రాండ్ నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసుతో కూడిన ఆరోగ్యకరమైన, ఆనందకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఏడాది డిసెంబర్ 9 హైదరాబాద్ లో నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వంటకాల రెస్టారెంట్ ను ఆరంభించి అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందామన్నారు. తమ బ్రాంచుల ద్వారా అనువజ్ఞులైన మాస్టర్స్ తో, ఒక ప్రత్యేక ఫార్ములాతో నోరూరించే అన్ని రకాల చేపల పులుసులతో పాటు రాగి సంగటి, వైట్ రైస్ వంటి ఆహార పదార్థాలు అందిస్తూ ప్రభంజనం సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తిరుపతి వారితో ఫ్రాంచేజీతో పదార్థాలు అందిస్తూ ప్రభంజనం సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగం గానే తిరుపతి వారితో ఫ్రాంచేజీ తో తిరుపతి ప్రజ లకు తమ నెల్లూరు పెద్దా రెడ్డి చేపల పులుసు వంట కాలు అందించడం మహద్భాగ్య మ న్నారు. తమ నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు మరింత విస్తరణలో భాగంగా చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు సంబంధించిన ఫ్రాంచేజీలను అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారు తిరుపతి లో సంప్రదించవచ్చని కోరారు. తిరుపతి నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు బ్రాంచ్ ప్రతినిధులు వంశీకృష్ణ, ఏడు కొండలు, బాలాజీ కిరణ్, సుబ్రమణ్యం, చంద్రశేఖర్ మాట్లాడుతూ చేప వేరు వ్యాపారంలో ఉన్నప్పటికి తాము నేటి ఆధునిక సమాజంలో ప్రజలకు సరికొత్త వంటకాలు అందించాలనే ఉద్దేశంతో జబర్దస్త్ ఆర్పీ సంప్రదించి నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు బ్రాంచ్ ఫ్రాంచేజీలను పొందా మన్నారు. తద్వారా ఈనెల 19న తిరుపతిలో ఐదు బ్రాంచుల ప్రారంభించనున్నట్లు తెలిపారు. రెస్టారెంట్లకు సంబంధించిన వంటశాలను సువిశాలమైన స్థలంలో అతి పెద్ద కిచెన్ సెంటర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందన్నారు.తమ కొత్త రెస్టారెంట్ల ద్వారా కొరమేను, బొమ్మడాయి, గండి, సన్న చేప, చేప తలకాయ వంటి అనేక రకాల నోరూరించే రీతిలో చేపల పులుసులు,రాగి సంగటి,వైట్ రైస్ అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఓటరు వెరిఫికేషన్‌పై సమావేశం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండల టిడిపి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు , బూత్ కమిటీ కన్వీనర్ల , యూనిట్ ఇన్‌చార్జిల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ..' అనే ఓటర్ వెరిఫికేషన్‌కు సంబంధించిన విషయాలు పై చర్చించారు. కొత్త ఓటర్స్ లిస్ట్ లో పాత ఓటర్స్ లిస్ట్ లాగా యధాతథంగా డబుల్ ఎంట్రీలు, డెత్‌లు , డోర్ నెంబర్ కల ఓటర్లు యధాతథంగా పాత లిస్టు లాగే వచ్చిందని, రెవెన్యూ అధికారులు, వారికి ఇచ్చిన సమయంలో ఏమి వెరిఫికేషన్ చేశారో ఈ మండలంలో అర్థం కావట్లేదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేతగాని కారణాలవల్ల తెలుగు గంగ నీరురైతులకు ఇవ్వకుండా మండలంలో సుమారు 10 వేల ఎకరాలు పంట లు పెట్టకుండా రైతులు నష్టపోయారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విద్యుత్ సరఫరా 7 గంటలు అని చెప్పి కనీసం 4 గంట లకు కూడా రైతులకు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతోందన్నారు. ఈ విషయాలను ప్రతి గ్రామంలో రైతులు వద్ద చర్చించి ఈ రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు యం సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మండల నాయకులు పాల్గొన్నారు.

బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి - పిచ్చా టూరు: తిరుపతి జిల్లా పిచ్చాటూరు బీసీ బాలికల వెల్ఫేర్ హాస్టల్ ను సత్యవేడు ఎమ్మెల్యే కొనేటి ఆదిమూలం గురువారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ బాత్రూములకు తలుపులు లేకపోవడం, గదుల పైకప్పు పెచ్చులు ఊడి దర్శనం ఇవ్వడం, హాస్టల్ పరిసర ప్రాంతం పిచ్చి మొక్కలతో నిండి ఉండడం చూసి ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.అక్కడే ఉన్న హాస్టల్ వార్డెన్ గీత పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం బీసీ సంక్షేమ హాస్టల్ డిడి భాస్కర్ రెడ్డికి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. వెంటనే హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పేద విద్యార్థులను ఆదుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కే వెంకట చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కె.వి భాస్కర్ నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రెడ్డి, తప్పయ్య, మోహన్ , బాబు రెడ్డి , త ది త రు లు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండల పరిసర ప్రాంతాల్లో గురువారం చోటుచేసుకున్న మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. ఇద్దరు గాయపడ్డారు.

అంబులెన్స్ ఢీకొని మృతి చెందిన శకుంతలమ్మ

పుత్తూరు పున్నమి బైపాస్ రోడ్ వద్ద పుత్తూరు మున్సిపాల్టీ పల్లూరు గ్రామానికి చెందిన వడివేలు రెడ్డి భార్య శకుంతలమ్మ (55) రోడ్డును దాటు తుండగా తిరుపతి నుంచి విజయపురం వైపు వెళు తున్న 108 అంబులెన్స్ ఆమెను ఢీకొంది. ఈ ప్రమాదంలో శకుంతలమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. ఎస్ఐ గౌరీ శంకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుత్తూరు సమీపంలోని పరమేశ్వర మంగళం కేకేసి కాలేజీ సమీపంలో తిరుపతి -చెన్నై జాతీయ రహదారిపై బస్సు కారును ఢీకొన్న ప్రమాదంలో కారు డ్రైవర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. తిరుపతి రూరల్ మండలంలోని పెరుమాలపల్లి కి చెందిన కేశవరెడ్డి (46) వ్యాపారం నిమిత్తం తిరుపతి నుండి నగిరి వైపు వెళుతున్న సమయంలో పరమేశ్వర మంగళం కెకెసి కళాశాల సమీపంలో నగరి నుండి తిరుపతికి వెళుతున్న ప్రైవేటు బస్సు కారును ఢీకొంది. కారు నడుపుతున్న కేశవరెడ్డి కిందపడ్డాడు. కారు నుజ్జు నుజ్జు అయ్యింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కారును ఢీకొన్న బస్సును అదుపులోకి తీసుకున్నారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఏమి ప్రమాదం జరగలేదని, మరో బస్సులో వారికి తరలించారు. కేశవరెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొన్న మరో ప్రమాదంలో కిందపడిన వ్యక్తి ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. నారాయణవరం మండలం బ్రాహ్మణ తాంగెల్ గ్రామానికి చెందిన గణపతి (24) పుత్తూరు మండలం తాయి మంబాపురానికి చెందిన కె వెంకటస్వామి (28) విద్యుత్ శాఖలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. పని నిమిత్తం సబ్‌స్టేషన్ నుండి పుత్తూరును సమీపిస్తున్న సమయంలో రాజీవ్ నగర్ చెందిన సి గురవయ్య మోటారు సైకిల్ ఎదురుగా వస్తుండగా రెండు ఢీకొన్నాయి. ఒకరు ఎడమవైపు, ఒకరు కుడివైపు కింద పడిపోయారు. అదే సమయంలో అటు వస్తున్న ట్రాక్టర్ గణపతిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటస్వామి రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ద్విచక్ర వాహన దారుడు గురవయ్య కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిని చికిత్స నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గణపతి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. తీవ్రంగా గాయాల పాలైన ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గూడూరు ఎమ్మెల్యే ఇంటిపై దాడి

- ఖండించిన ఎమ్మెల్యే , బత్తిని

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు సొసైటీ ప్రాంతం లోని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు నివాసంలో బుధవారం రాత్రి ఓ వ్యక్తి కలకలం సృష్టించాడు. ప్రభుత్వ పథకాలకు చెందిన ఫ్లెక్సీలు చించివేయడమే కాకుండా ఫర్నీచర్ ధ్వంసం చేశాడు. దీంతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు స్థానిక నాయకులతో కలిసి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు మాట్లాడుతూ జరిగిన సంఘటనపై డీఎస్పీ, ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. వారు విచారించిన తరువాత ఆయన మతి స్థిమితం లేని వ్యక్తి అని, తాగిన వ్యక్తి అని, పారిపోయాడని తెలిపారన్నారు. అదే నిజమైతే హుందాగా ఉంటామని, ఇంకెవరైనా అయితే వైసిపి సత్తా ఏంటో చూపిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి మెడికల్ రిపోర్టు పరిశీలించిన తరువాత స్పందిస్తామని తెలిపారు. ఇటీవల కాలంలో సునీల్ మాట్లాడే భాష సరిగా లేదని ఆయన విమర్శించారు. అనంతరం వైసీపీ సీనియర్ నాయకులు బత్తిని విజయకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నివాసంపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఎవరైనా దాడులు చేస్తే సహించేది లేదని, కార్యకర్తలు, నాయకులకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, నాయకులు అజీజ్ ఖాన్, మహేందర్, నరసయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బట్టా గోపీ యాదవ్, కిష్టయ్య పాల్గొన్నారు.

పోషకాహారం ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు మండలంలోని విందూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాల లో పౌర శాస్త్ర అధ్యాపకులు ప్రవీణ్‌గురు పోషకాహారం ఆరోగ్యంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట నాగ మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు , తృణధాన్యాలు తినాలని సూచించారు. ప్రవీణ్ గురు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనాన్ని తీసుకోవాలి అన్నాను. తదనంతరం పదో తరగతి విద్యార్థినులు సమతుల్య ఆహారం మీద నాటకం ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలు పాఠ్యాంశాలలో భాగమే : టీటీడీ డీఈవో

ప్రజాశక్తి - క్యాంపస్ : క్రీడలు పాఠ్యాంశాలలో భాగమేనని విద్యార్థులు క్రీడల్లో కూడా శారీరకంగా రాణించడం ద్వారా మానసికంగా ఉన్నతంగా అభివృద్ధి చెందుతారని టీటీడీ డీఈవో డాక్టర్ ఎం. భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్వీ యూనివర్సిటీ అంతర కళాశాలల పురుషుల క్రీడా పోటీలు ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వేదికగా ఘనంగా ముగిశాయి. ఫుట్‌బాల్ విన్నర్స్ ప్రభుత్వ కళాశాల పుత్తూరు, రన్నర్ ఎస్వీ యూనివర్సిటీ జట్లు విజయం సాధించాయి. టెన్నిస్‌లో ఎస్వీ యూనివర్సిటీకి మొదటి స్థానం, ఎస్డిహెచ్ఆర్ డిగ్రీ కాలేజీ ద్వితీయ స్థానం సాధించాయి. విజేతలకు టిటిడి విద్యా శాఖాధికారి డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టీ నారాయణమ్మ, ఫిజికల్ డైరెక్టర్ ముస్తాక్ అహ్మద్, యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ శివశంకర్ రెడ్డి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించాలని పిలుపు నిచ్చారు. డిఈఓ డాక్టర్ భాస్కర్ రెడ్డి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక బస్సు యాత్ర కాదు.. కామెడీ యాత్ర: హరిప్రసాద్

మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఏ సామాజిక వర్గానికి తగిన న్యాయం చేశారని వైసిపి వారు సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారని, వారి సామాజిక వర్గానికే అన్ని పదవులను కట్టబెట్టుకుని యాత్ర చేయడం కామెడీ యాత్రగా ఉందని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ విమర్శించారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గాని, రాయలసీమ ప్రాంతంలో గాని ఎక్కడ ఎమ్మెల్యేలు చూసినా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారేనని, రిజర్వేషన్స్ ఉన్న స్థానాల్లో గెలుపొందిన వారికి ఎక్కడా ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. డ్వాక్రా మహిళలను బస్సు యాత్రకు తీసుకొచ్చి వారిని వైసిపి కార్యకర్తలు ముద్రవేశారన్నారు. తిరుపతిలో మేయర్‌కు తగిన ప్రాధాన్యం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, బాబ్జి పాల్గొన్నారు.

ఎలాంటి అవకతవకలూ లేకుండా చూడాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వచ్చే ఎన్నికల సమయానికి ఓటర్ల జాబితాలలో ఎటువంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని బిఎల్‌వోలను మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం ఎన్‌రెడ్డి ఆదేశించారు. పురపాలక సంఘం, పుత్తూరు రూరల్ బిఎల్ఓలు, సూపరువైజర్లతో ఈపి రేషియో, జండర్ రేషియోపై వర్క్ షాప్ స్థానిక వైయస్సార్ భవనంలో రెవెన్యూ శాఖ డిప్యూటీ తహశీల్దారు విజయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎంఎన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరు బిఎల్వోలు ఫారం- 6, 6ఏ ,7, 8, 8ఏ ల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆ ఫారాను ఏ సందర్భాలలో వినియోగించాలో తెలిపారు. స్పెషల్ క్యాంపెయిన్ డే ఉన్నప్పుడు ఫారం 6 లో 2024, జనవరి 1వతేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన వారు కొత్త ఓటరుకి అర్హులు అవుతారని వారి నుండి సంబంధిత ఫారాలను తీసుకోవాలన్నారు. ఫారం 6-!ఏ లో ఈ ప్రదేశానికి సంబంధించిన ఓటర్లు విదేశాల్లో ఉంటూ పాస్‌పోర్టు , వీసా ఆధారాలతో నమోదు చేయొచ్చని తెలిపారు. ఫారం 7 లో చనిపోయిన ఓటర్లు, పెళ్లి అయి గ్రామాన్ని వదిలి వెళ్లిన వాళ్లు, శాశ్వతంగా మరోచోటికి వెళ్లిపోయిన వారిని చూపాలన్నారు. ఫారం 8 లో ఓటర్ పేర్లు గాని అడ్రస్ గాని కరెక్షన్ చేయా లన్నారు. ఇవి ఓటర్ కి వివరించి వారి వద్ద ఆ ఫారంలో బిఎల్‌వోలు సంతకాలు చేయించుకోవాలన్నారు. జెండర్ రేషియో, ఈపీ రేషియో పర్సంటేజ్ ను సమగ్రంగా ఉండా లన్నారు. పురుషులు, మహిళలు, థర్డ్ జెండర్ వివరాలతో అవగాహన కలిగి ఉండాలని బిఎల్ వరకు సూచించారు. బిఎల్వోలు వాళ్ల పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న వివిఐపి, విఐపి, ప్రజా ప్రతినిధులు, అనధికారులు ఓటర్ జాబితాలో ఉన్నారా లేదా అని పరిశీలించుకోవాలన్నారు. జీరో డోర్ నెంబర్లు విషయమై పుత్తూరు కు సంబంధించి ఫారం 8 ల ద్వారా డోర్ నెంబర్లు

ఓటర్ల జాబితాపై బిఎల్‌వోలకు కమిషనర్ ఆదేశం

మాట్లాడుతున్న కమిషనర్ కెఎల్ఎంఎన్‌రెడ్డి

ఓటరు లిస్టుకు చేర్చాలని సూచించారు. 100 సంవత్సరాలు దాటిన ఓటర్లను పరిశీలించి, వారి వయసు నిర్ధారించుకుని అవసరమైతే వారి వయసును సరిచేసేందుకు ఫారం 8 ను నమోదు చేయాలన్నారు. రూఫ్ లెస్ ఓటర్లను గుర్తించి వారికి సంబంధించి ప్రస్తుతం జగనన్న సురక్షలో వారికి రైస్ కార్డు, ఆధార్ లను మంజూరుచేసి, వారికి ఓటు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయానికి అవకతవ కలు లేని ఓటర్ల జాబితా రూపకల్పన బాధ్యత బిఎల్ఓలదే అన్నారు. ఈ కార్యక్రమంలోడిటి, సూపరువైజర్లు, రాజకీయ పార్టీల నాయకులు సిపిఎం జిల్లా నాయకులు ఆర్ వెంకటేష్, సుబ్రహ్మణ్యం పిళ్లై, వై నందయ్య, కాంగ్రెస్ నాయకులు కేశవులు, ప్రతినిధులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

ఇకనైనా అక్రమ కేసులు మానుకోవాలి: టిడిపి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు ఆముదాల తులసీదాస్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీపై కుట్ర పూరితంగా కేసులు పెడుతూ వారి కుటుంబాలను మనోవేదనకు గురిచేసి పరువు నష్టం కలిగిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ఇకనైనా అక్రమ అక్రమ కేసులు ఆపాలని టిడిపి తిరుపతి పార్లమెంటు శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ ఓ ప్రకటనలో అన్నారు. మద్య నిషేధం అని చెబుతూనే ఆ మద్యాన్ని అడ్డుపెట్టుకొని లక్ష కోట్లు వెనకేసుకున్న జగన్ రెడ్డి టిడిపి ప్రభుత్వంలో అక్రమ మద్యం అనుమతులు మంజూరు చేశారంటూ అక్రమ కేసులు బనాయించడం శోచనీయమన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తప్పకుండా వైసీపీని ఇంటికి పంపుతారని, ఆ ఓటమి భయంతోనే ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రతిపక్ష పార్టీల నాయకులను టార్గెట్ చేసుకొని, పోలీసులను అడ్డుపెట్టుకొని ఇలా అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వనరులను తన అనుయాయులకు ఇష్టారాజ్యంగా దోచిపెడుతూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అక్రమ మద్యం అనుమతులు కేసులో ఉద్దేశపూర్వకంగా మాజీ మంత్రి కొల్లు రవీంద్రను ఇరికించారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ ఉండకూడదని అనుభవం కలిగిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కూడా స్కిల్ కేసులో ఇరికించి ఇబ్బందుల పాలు చేశారని, అంతిమంగా న్యాయం గెలుస్తుందని చంద్రబాబు విషయంలో కూడా అదే జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఎంతో దూరదష్టి గల గొప్ప వ్యక్తి అని, అలాంటి ఆయన సేవలు రాష్ట్ర ప్రజలకు అవసరమని ఆనాడు అలిపిరి ఘటనలో తిరుమల శ్రీవారి ఆశీస్సులతో ప్రాణాలతో బయటపడ్డారన్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI
I.A.NO. 53 OF 2021
O.S. NO. 190 OF 2017
K.V. Rami Reddy .....Plaintiff
Vs
E. Syed Mohiddin ....Defendant
ORDER 22 RULE 4 NOTICE TO THE RESPONDENT No.4
To. 4. Rabbani, S/o Late E.Syed Mohiddin, residing at D.No.5/284, Santhamaidhanam, Srikalahasti, Tirupati District.
Please take notice under Order 22 rule 4 in the above case is posted to 01.12.2023 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 AM. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of Hearing : 01-12-2023.
M. Vani,
P. Muralikrishna Reddy,
Advocates, Tirupati.